



# పుత్రోత్సాహం

పరాంకుశంగారు కదులుతున్న బస్సు లోంచి వెనక్కి వెళ్ళిపోతున్న చెట్ల వంకా, రోడ్డు పక్కన వున్న చిన్న చిన్న దుకాణాలవంకా చూసి చూసి, విసుగు పుట్టిన కారణంగా సీటుకి జార్లపడి కళ్ళు మూసుకున్నారు. ఆయన ఆలోచనలు కొడుకుల మీదకు మళ్ళాయి. అందుకే మనసులో ముల్లు గుచ్చుకుంది.

ఆయన రిటైరు అయిన ప్రభుత్వ ఉద్యోగి. రిటైరు కాకముందే ముత్యాల్లాంటి ముగ్గురు కొడుకులకూ పెళ్ళిళ్ళు చేసి చేతులు దులుపుకున్నారు. ముగ్గురూ కూడా మంచి మంచి ఉద్యోగాలలో వున్నారు. రిటైర్ కాగానే తన దగ్గరకు వచ్చి వుండమని ఏ ఒక్కకొడుకైనా అనకపోతాడా అన్న ఆశ పెట్టుకున్నారు. అది నిరాశ అయ్యింది. తనంతతానుగా అలా చేస్తానని చెప్పడానికి ఆయనకు అహం అడ్డువస్తోంది. అందుకే భార్య సుందరమ్మతో పాటు రిటైరు అయినా ఊళ్ళోనే వుండి పోయారు. రిటైరు అయ్యి ఏడాదిగడిచినా పెన్షన్ డబ్బులు చేతికి రాలేదు. అందుకే ఆర్థికఇబ్బందులు కలిగి, డబ్బు సహాయం చెయ్యమని కొడుకు లందరికీ రాశారు. ఏ ఒక్కరూ జవాబు ఇయ్యలేదు. అందుకే స్వయంగా బయలు దేరారు.

రెండు చోట్ల నిరాశ ఎదురయ్యింది. రెండోకొడుకు, మూడోకొడుకూ మొండి చెయ్యి చూపారు. రెండోకొడుకుడాక్టర్. ప్రేమించానంటూ ఒక మలయాళీ నర్సును

పెళ్ళి చేసుకున్నాడు. పెద్దల ఇష్టానికి వ్యతిరేకంగా. ఈ రోజు గుమ్మంలోకి వచ్చిన తండ్రిని అవమానంచేసి పంపేడు.

ఆ రోజు నాతో మీకు ఏ సంబంధమూ లేదని చిందులు వేసి నన్ను అవమానించారు. ఇప్పుడు నా డబ్బులు మీకు అవసరమయ్యాయా? దూరంచేసుకున్న కొడుకునుంచి డబ్బు ఆశించడానికి మీకు సిగ్గులేకపోవచ్చుగానీ. అవమానం చేసిన తండ్రికి సహాయపడటం నాకు సిగ్గుగానే వుంటుంది .... వెళ్ళరండి ....'' అన్నాడు.

అవమానభారంతో అవనత వదనుడై మారుమాట్లాడకుండా అక్కడ నుంచి తిరిగి వచ్చేశాడు. ఆ తర్వాత రెండో కొడుకు మాటలు మరిచిపోవడానికి ప్రయత్నిస్తూ మూడోకొడుకు దగ్గరకు వెళ్ళాడు.

వాడు ఇంజనీరు. తండ్రి మాటలువిని కొంతసొమ్ము ఇయ్యాలన్న ఆలోచనల్లో వుండగా తలుపుచాటునుంచి అతని అందమైన పెళ్ళాం అతన్ని డైరెక్టు చేసింది కళ్ళతో.

"సారీ నాన్నా! మా మామగారుకూడా ఆర్థిక ఇబ్బందుల్లో వున్నారు. సహాయం చెయ్యమని కోరారు .... నీ కంటే ముందుగా. ముందుగా అడిగిన వాళ్ళను ఆదుకోవడమే ధర్మంకదా ....'' అన్నాడు.

శ్రీకృష్ణుడు తన దగ్గరకు ముందుగా దుర్యోధనుడే వచ్చినా పక్షపాత బుద్ధితో అర్జునుడికే ముందుగా వరం కోరుకునే అవకాశం ఇచ్చాడు. 'ముందుగ వచ్చితీవు మును ముందుగ అర్జును నేను చూసితి...' అంటూ తనని తాను సమర్థించుకుంటాడు.

కొడుకు తీరుకూడా అలాగే వుంది.

ఇంకేం మాట్లాడకుండా అక్కడి నుంచి పెద్దకొడుకు దగ్గరకు ప్రయాణం అయ్యాడు.

వాడు ఏం అంటాడో? !

లావల్సిన ఊరు రాగానే బస్సు దిగిపోయారు ఆయన.

ట్రెజరీ ఆఫీసరుగారికి –

పరాంకుశం నమస్కారములు. నేను గతనెల 4వ తేదీన మీ ఇంటి దగ్గర మిమ్మల్ని కలిసి నా పెన్షన్ గురించి మాట్లాడానన్న విషయం మీకు గుర్తువున్నదని ఆశిస్తున్నాను. నా వివరాలు అన్నీ ఒక కాగితం మీద రాసి మీకు అందించే వున్నాను. మీరు తమ పలుకుబడి ఉపయోగించి వీలైనంత త్వరలో నాసొమ్ము నా చేతికి వచ్చేట్లు చేస్తారని హామి ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ పని జరగలేదు. పనుల హడావుడితో మీరు నా విషయం మరచిపోయి వుంటారని అనుకుంటున్నాను.

మరొకసారి గుర్తుచెయ్యడంకోసం ఈ ఉత్తరం రాస్తున్నాను. నా ఇబ్బందుల్ని గుర్తించి వీలైనంత త్వరలో నా పని చేసిపెట్టగలరన్న ఆశనాది.

ఇలా ఉత్తరం రాసి నందుకు అన్యధా భావించరని తలుస్తాను.

చిత్తగించవలెను.

భవదీయుడు

పరాంకుశం.

ఉత్తరం రాయడం ముగించిన పరాంకుశంగారు మరొకసారి ఉత్తరం చదువుకుని తృప్తిగా తల ఆడించేరు. కవరు మీద అడ్రసురాశారు.

కోరుతూ ట్రెజరీ ఆఫీసరుగారికి చేసుకుంటున్న మనవి అది.'' అన్నారు ఆయన.

ఆశ్చర్యపోయింది ఆమె.

"ఆదేమిటండీ" అంది.

"అవును .....అది అంతే.... డబ్బులు యాచించడం కోసం ముగ్గురు అబ్బాయిల దగ్గరకూ వెళ్ళవచ్చాకా వాళ్ళు ఏంఅన్నారో నీకు చెప్పలేదు కదూ. నువ్వు అడగనూ లేదు." అది ఆమె అలవాటు. తనకు చెప్పవల్సిన విషయం ఏమయినా వుంటే ఆయనే చెప్తారు కదా అని ఊరుకునే మనస్తత్వం ఆమెది.

"పోనీ ఇప్పుడు చెప్పండి...." అంది ఆమె.

రెండో కొడుకు. మూడో కొడుకు ఏం అన్నారో చెప్పారు.

ఆమె ముఖం నీటినుంచి వేరుచేసిపడేసిన కమలంలాగ మాడిపోయింది.

## పాలకూర సీతాలత ●

స్నానం చెయ్యడానికి లేవమంటూ సుందరమ్మగారు పిలిచిన పిలుపువిని ఆ కవరు అలాగే వదిలేసి లేచి వెళ్ళారు.

సుందరమ్మగారు అటువైపు వచ్చి కవరుమీద అడ్రసు చదివారు.

స్నానం చేసి వచ్చిన పరాంకుశంగారితో –

"పెద్దాడికి ఉత్తరం రాశారా.... చోటువుంటే నేను కూడా కోడలికి రాస్తాను.

కోడలుపిల్ల నీళ్ళోసుకుందంటూ ఉత్తరం వచ్చాకా జవాబు రాయలేదు నేను." అంది.

"అబ్బే! అదినేను పెద్దాడికి రాసిన ఉత్తరం కాదు. రిటైరయిన ఒక ప్రభుత్వోద్యోగి తన పెన్షను డబ్బులు ఇప్పించమని


"మరి.... పెద్దాడు...." అంది ఆమె ఇంకా చావకుండా ఏ మూలో మిణుకు మిణుకుమంటున్న ఆశతో.

"తమ్ముళ్ల దారిలోనే వాడూ నడిచాడు. పెన్షన్ డబ్బులు దొరక్క ఎంత బాధపడుతున్నానో వివరించాను. వాడు చేస్తున్న ఉద్యోగ కారణంగా నా పెన్షన్ డబ్బులు ఇప్పించగల అధికారం వాడిదే. అందుకే కాబోలు వాడు ఏమన్నాడో తెలుసా? – నా దగ్గర మాత్రం డబ్బు రాసులుగా పడి మూలుగుతోందని అనుకుంటున్నారా? కావాలంటే మీ పెన్షన్ డబ్బులు వీలైనంత త్వరలో మీ చేతికి వచ్చేలా చేస్తాను. అదే నేను మీకు చేస్తున్న సాయం అనుకోండి. వెళ్ళండి...." అన్నాడు. వచ్చేశాను. ఇంత

### పరిచయం

నేను రాసిన మొదటి కథ 1977లో ఆంధ్రజ్యోతి దీపావళి సంచికలో ప్రచురింప బడింది. ఆ తర్వాత అన్ని ప్రముఖ వార, మాస పత్రికలలో దాదాపు పందకు పైగా కథలు, రెండు నవలలు, నాలుగు నవలికలు ప్రచురింప బడ్డాయి. 1983వనితా జ్యోతి కథల పోటీలో మొదటి బహుమతి. 1984 చక్రపాణి (యువ) అవార్డులలో తృతీయ బహుమతి గెల్చుకున్నాను. ఇవి కాక చాలా కథలు పాఠకుల ఆదరం సంపాదించుకున్నాయి. సూటిగారాసే కథలు నాకు నచ్చుతాయి.

శ్రీవారి ఉద్యోగరీత్యా మధ్య ప్రదేశ్‌లో బైలడిలాలో నివాసం ఒక ప్రభుత్వ సంస్థలో ఆయన సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. ఇద్దరు బాబులు సతీష్. పవన్ నాలుగోక్లాసు రెండోక్లాసు చదువుతున్నారు.




వరకూ పని జరగలేదు మరి, అందుకే వాడికి జ్ఞాపకం చేస్తూ ఉత్తరం రాశాను. నీకు కోడలికో ఉత్తరం రాసుకోవాలని వుంటే మరోక కవరు ఇస్తాను. అందులో రాసుకో." అన్నారు ఆయన.

ఆమె కొయ్యబారిపోయింది. కొడుకు దౌర్భాగ్యం జీర్ణించుకుందుకు ఆమెకు చాలా సమయం పట్టింది.

తడికళ్ళతో ఆమె భర్త వైపు చూసింది. పరాంకుశంగారు మాత్రం నిశ్చింతగా వున్నారు. ఆయన ముఖంలో ఎలాంటి బాధ కన్పించడంలేదు. రాసిన కవరు అంటిస్తున్నారు.

"ఇదేమిటండీ! మన కడుపున ఇలాంటి రాక్షసులు పుట్టారు? మీరు ఎంత మంచి వారు— వృద్ధులయిన తల్లితండ్రుల్ని మీతో పాటే వుంచుకుని వాళ్ళకు ఏ కష్టం కలగకుండా కంటికి రెప్పలాగ చూసుకున్నారు మీరు. అలాంటి మీకు ఇలాంటి బిడ్డలా ఎంత ఘోరం...."

ఎంత ఆపుకుందామన్నా ఆగని బాధ ఆమెలోంచి పైకి తన్నుకువస్తోంది.

చిరునవ్వు నవ్వారు పరాంకుశంగారు.

"పిచ్చిదానా! మనం చాలా అదృష్టవంతులం...." అన్నారు.

వింతగా చూసింది ఆమె భర్త వైపు.

"అవును. ఆశ్చర్యపోకు నేను నిజమే చెప్తున్నాను. ఇలాంటి కేసులు క్లియర్ చెయ్యడానికి వాడు అందరి దగ్గరా లంచం తీసుకుంటాడు. మన దగ్గర మాత్రం ఆ లంచం తీసుకోకుండానే పనిచేసిపెడుతున్నాడు. తండ్రిమీద వాడికి వున్న భక్తి మన దగ్గర వాడు లంచం తీసుకోకుండా చేస్తోంది. అందుకే వాడు మంచివాడు సాధారణంగా ఎంత లంచం తీసుకుంటాడో అంత సొమ్ము మనకే వదిలిపెడుతున్నాడు. కనుక అంత మేరకు వాడు మనల్ని ఆర్థికంగా ఆదుకుంటున్నట్లేకదా— ఏమంటావ్?...." అన్నారు ఆయన.

ఏమనాలో తెలియక మౌనం వహించింది ఆమె.

"పిచ్చిదానా! నువ్వు ఇలాంటి చిన్నచిన్న విషయాలు కూడా మనసులో పెట్టుకుని బాధపడుతూ ఆరోగ్యం పాడుచేసుకుంటూ వుంటావు. కనుకే నీకు చాలా విషయాలు నేను చెప్పను. ఇప్పుడు నీ మనసు ఎంత బాధగా మూల్గుతూ వుందో నాకు తెలుసు.

ఊడిచేసుకో మనసులోంచి ఆ బాధను దూరంచేసుకో." అన్నారు ఆయన ప్రోత్స హిస్తున్నట్లు: అది అంత తేలిక కాదన్న విషయం ఆయనకు తెలియదు. ఎందుకంటే మగవాడి మనసుకంటే ఆడదాని మనసులో సున్నితం ఎక్కువ. విరులలోని కోమల త్వం ఆ ఆడ మనసు సొత్తు!

"వాడు లంచం తీసుకోకుండానే పని చేసి పెడతానని అన్న రోజున వాడిని తలుచుకుంటే గొప్ప గర్వం కలిగింది నాకు. నిజమయిన పుత్రోత్సాహం అంటే ఏమిటో ఆరోజు నేను తెలుసుకున్నాను. సరే.... నేను అలా మార్కెట్ దాకా వెళ్ళి ఉత్తరం పోస్టు చేసి వస్తాను. ఈలోగా వంట ముగించు." అంటూ చొక్కా తొడు

## మాలో ఒకరు



మెంటల్ హాస్పిటల్.

"మునుపటి డాక్టరుకంటే మీరే మాకు బాగా నచ్చారండి!" అన్నారు రోగులు కొత్తగా వచ్చిన డాక్టరుతో.

"ఎందువల్ల నేను అంతగా నచ్చాను?" అడిగాడు డాక్టర్ సంతోషంతో.

"మీరు మాలో ఒకరిగా కన్పిస్తున్నా రండి!" వెంటనే చెప్పాడో రోగి.

కిరణ్ కుమార్,
(హైదరాబాదు)

క్కుని తెగిపోయిన అరుచెప్పుల వంక ఒకసారి విచారంగా చూసి ఆ తర్వాత నగ్నపాదాలతోనే ఆ ఎండలో నడిచివెళ్ళి పోయారు.

చిన్నగా నిట్టూర్చి వంటగదిలోకి వెళ్ళి పోయింది ఆమె.

ఎంత కష్టపడి ఈ కొడుకుల్ని తాను పెంచారో గుర్తు వచ్చింది. ఎంతగా కడుపు కట్టుకుంటేవాళ్ళకు ఆ చదువులు అబ్బాయో గుర్తు వచ్చింది.

భగవాన్.... ఈ రాక్షసుల్ని మాకు కొడుకులుగా చేస్తే చేశావు కానీ ఇలాంటి కొడుకుల్ని ఏ తల్లితండ్రులకూ ఇవ్వకు. ఇప్పుడు మాకు కలుగుతున్న మనస్థాపం మరెవ్వరికీ కలిగించకు.... అనుకుంది●

## దేవతా వస్త్రంలోదాగిన అందాలు



అందమైన అతివ చీరకట్టినా అందమే! అంటారు. చీర కట్టుకుంటే– ఈ ఎండ కాలంలో చెమటతో ఒళ్ళంతా చిరచిరలాడు తుంది. కట్టుకోకుంటే సెన్సారు వాళ్ళు ఊరుకోరు. ఎలా మరి?

అందుకే రకరకాల ఫ్యాషన్‌లు వస్తు న్నాయి. ఫ్యాషన్లు పుట్టేది ఫ్రాన్స్‌లోనే కదా! మనకు సెన్సార్ వాళ్ళకూ ఇబ్బంది లేకుండా రకరకాల వేసవి దుస్తులు రూపొం దించారు ఫ్రెంచి వారు. వాటిల్లో ఫ్రెంచి లేస్ కామి నిక్కర్ ఒకటి. ఉలిపిరి పొర లాంటి ఈ లేసుల నిక్కర్ ధరించడానికి అనువుగానూ ఉంటుంది. చెమటతో సతమతం కానక్కర లేదు. అంతే కాదు. ఎక్స్‌రే కళ్ళతోను. ఊహించే మనసు తోనూ చూస్తే మీకు ఈ ఫోటో సుందరిలో మరికొన్ని అందాలు కూడా కనబడతాయి.

## 'కథ రాయండి! ప్రచురిస్తాం
## ఈవారం టాపిక్ "హనీమూన్"

నేటి పాఠకులే నేటి రచయితలు. చాలా మంది పాఠకులు రచయితలకంటే తెలివైన వారు. పేరున్న వారి రచనలే వేస్తారని పత్రికల వారిని ఆడిపోసుకునే వారు కూడా ఉన్నారు. ఇందుకు జవాబుగా "మయూరి" పాఠకుల చేత కథలు రాయిస్తుంది.

మేమిచ్చే టాపిక్ గురించి రెండు అర ఠావులకు మించకుండా, పేజీకి ఒకవైపునే మీరు కథ రాయాలి. ఇంతకు ముందు తమ రచన, ఏ పత్రికలోనూ ప్రచురింప బడని పాఠకులే పాల్గొనాలి. రచనతోపాటు తమ పాస్ పోర్ట్ సైజు ఫోటో కూడా పంపాలి. మీరు మాకు రచన పంపేకవరు మీద "పాఠకుల కథలు, మయూరి, సచిత్ర వార పత్రిక, 5–8–55/ఎ, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్–500001 అని రాయాలి.

(గమనిక: కథ పంపే తొందరలో స్టాంపులు అంటించడం మరచిపోకండేం!)

మాకు నచ్చిన రచనలను ప్రచురిస్తాం.

ఆఖరు తేదీ: 30-5-85